జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 15 జూలై 2025
పేజీలు : 10



## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం



# పేదల సంక్షేమమే మా వజ్ర సంకల్పం



రైతు భరోసా పై టిఆర్ఎస్ నాయకులు దొంగ ఏడుపులు ఏడుస్తున్నారు

కెసిఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయింది.. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు.. పేదల సంక్షేమ ప్రజా ప్రభుత్వం.. 5.61 లక్షల కొత్త రేషన్ కార్డులు.. 3.10 కోట్ల మందికి ఆహార భద్రత

ఒక్కొక్కరికి 6 కేజీల సన్న బియ్యం.. నియోజకవర్గంలో రూ.34.20 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తిరుమలగిరి లో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి సభతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉరకలెత్తిన ఉత్సాహం

6



## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడిని బీసీలు సహించరు



బీసీలను ఏకం చేసి వారికి రాజ్యాంగ పరమైన పదవులు దక్కాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లిస్తున్న పన్నుల నుంచి సంక్షేమం రిజర్వేషన్ల పేరిట బీసీలు వాటాలను పొందే విధంగా చైతన్యపరుస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై జాగృతి సంస్థ వ్యవస్థాప కురాలు కల్వకుంట్ల కవిత అనుచరులు

## హాస్టల్ బిల్డింగ్ పైనుంచి దూకి విద్యార్థిని మృతి

హాస్టల్లో ఉండడం ఇష్టం లేక పారిపోయే ప్రయత్నంలో దుర్మరణం

సంఘటన స్థలాన్ని సందర్శించిన ఆర్డీఓ శేఖర్ రెడ్డి, ఏసీపీ మధుసూదన్ రెడ్డి లు

బీసీ గురుకుల విద్యా సంస్థ జాయింట్ సెక్రటరీ శ్యాం ప్రసాద్ లాల్


విద్యార్థిని మృతి పై విచారణ చేసి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేస్తాం...

బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది

చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి

8





# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం

**చిట్యాల జులై 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):** మున్సిపల్ కార్యాలయం లో సోమవారం మండల సమన్వయ కమిటీ సమావేశంలో మండల స్థాయి అధికారులతో సీజనల్ వ్యాధుల పైన టిబి ముక్తభారత్ 100 డేస్ కార్య క్రమం పైన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, ఏ సి డి పి ఓ దీప వెంకటమ్మ, ఎంఈఓ సైదా నాయక్, సానిటరీ సూపర్వైజర్ శ్రావణ్, ఏ పీ ఎం ఐకెపి శ్రీలత, టిఎంసి మెప్మా, శ్రీలత, ఏపీ ఎం డి ఆర్ డి ఏ కే. పద్మ, జే. రేణుక, సీసీఐకేపి డి ఆర్ డి ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సత్యానరేష్, సామాజిక ఆరోగ్యాధికారి నర్సింగరావు, పాల్గొని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టిబి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి మా ఆశా కార్యకర్తల గాని ఆరోగ్యకర కార్యకర్తలకు గానీ తెలియజేసినట్లయితే వారు కళ్ళే నమూనాలు కలెక్షన్ చేసి వాళ్లకు టెస్టులు చేయించి పాజిటివ్ వచ్చినట్లయితే ట్రీట్మెంట్ ఇప్పిస్తారని తెలియజేయడమైనది అలాగే సీజనల్ వ్యాధుల గురించి కీటక జనిత వ్యాధుల డిసీజెస్ అంటే



దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు పాటిస్తే మలేరియా గానీ డెంగ్యూ గాని చికెన్ గున్యా గాని ఫైలేరియా గాని ఇలాంటి వ్యాధులు రాకుండా ఉంచుకోగలమని తెలియజేయడమైనది సమావేశం ఉద్దేశం క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి డిపార్ట్మెంట్ వారు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ వెంకటరమణమ్మ, ఆరోగ్య కార్యకర్తలు భాగ్యలక్ష్మి, సరళ, పుష్ప, స్వరాజ్యం, ధనలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడిని బీసీలు సహించరు

**బీసీ ఉద్యగ సంఘాల నేత బొమ్మనబోయిన శ్రీనివాస్**

**దాడి పై బీసీ కమిషన్ కు ఫిర్యాదు**

**మిర్యాలగూడ, జులై 14,(ప్రజాజ్యోతి):** బీసీలను ఏకం చేసి వారికి రాజ్యాంగ పరమైన పదవులు దక్కాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లిస్తున్న పన్నుల నుంచి సంక్షేమం రిజర్వేషన్ల పేరిట బీసీలు వాటాలను పొందే విధంగా చైతన్యపరుస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై జాగృతి సంస్థ వ్యవస్థాప కురాలు కల్వకుంట్ల కవిత అనుచరులు దాడి చేయటాన్ని బీసీ సమాజం సహించ బోధని బీసీ సంఘాల నేత, ఎమ్మెల్సీ మల్లన్న వ్యక్తిసహాయకులు బొమ్మన బోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం జాగృతి నేతలు క్యూ న్యూస్ ఆఫీస్ కు చేరుకొని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, సిబ్బంది పై దాడి చేసి గాయపరిచి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు జయ ప్రకాష్, తిరుమలగిరి సురేందర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబాటుకు నెట్టి వేయబడిన బీసీ, ఇతర సామాజిక వర్గాలకు రాజకీయాల్లో ప్రయారిటీ దక్కాలని మల్లన్న చేస్తున్న పోరాటం ప్రజలు గుర్తించి ఎక్కడికి వెళ్లిన అతనికి ఘన స్వాగతం పలుకుతూ




తమ నాయకుడు వచ్చాడని భరోసాగా ఉంటున్న వేళ జాగృతి నేతలు బీసీ సమాజాన్ని భయపెట్టించే విధంగా కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు క్యూ న్యూస్ ఆఫీసులో విధ్వంసం చేశారని మండిపడ్డారు. బీసీ సమాజంపై అటాక్ చేస్తే ఉద్యమం ఆగక పోగా మరింత ఉధృతంగా మారుతుందన్నారు. రానున్న రోజుల్లో బీసీలు తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారం చేపట్టడం ఖాయమని ఇలాంటి దాడలకు ప్రయత్నిస్తే పరిణామాల తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

# హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్

**స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి**

**బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తే సహించేది లేదు**

**మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్**



**హాలియా, జూలై14(ప్రజా జ్యోతి)** :ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. సోమవారం హాలియా పట్టణంలోని ఆయన నివాసంలో అనుముల మండలంలోని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ఆరు గ్యారెంటీలు 420 హామీలను ఇచ్చి అమలు చేయడంలో విఫలమైందని తెలిపారు. రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేసి స్థానిక ఎన్నికల కోసమే అరకొరగా రైతుల ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ చేసింది పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులపై కార్యకర్తలపై పోలీసులతో అక్రమ కేసులు బనాయించి హింసిస్తున్నారు. కార్యకర్తలను హింసిస్తే భయపడేది లేదని అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని చెప్పారు. జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ఉర్లగొండ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన



**నాంపల్లి, జులై, 14(ప్రజాజ్యోతి):** మండలంలోని పెద్దాపురంలో మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో సోమవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి నాంపల్లి పిహెచ్సి వైద్యాధికారులు భవాని, ఎమ్మెల్ హెచ్ పిలు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు హాజరై 720 మంది పిల్లలకు ఆరోగ్య సమస్యలు, కంటి సమస్యల కోసం పరీక్షలు చేశారు. 36 మంది పిల్లలకు ఉచిత మందులు మరియు బ్లడ్ టెస్ట్ చేయడం జరిగింది. రక్తహీనత, పరిశుభ్రత,చర్మ వ్యాధులు, సీజనల్ వ్యాధులు గురించి ఆరోగ్య విద్య అవగాహన అందించారు. హాస్టల్ మరియు వంటగదిని తనిఖీ చేసి, సరైన నీటి పారుదల వ్యవస్థను నిర్వహించాలని ఆదేశించారు. మరియు ప్రాంగణాన్ని శుభ్రంగా మరియు పొడిగా ఉంచాలని కోరారు.

## కరెంట్ షాక్ తో ఒకరు మృతి



**చిట్యాల జులై 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, వెలిమినేడు గ్రామంలో నివాసం ఉంటున్న జంగా లక్మా రెడ్డి(43) తండ్రి ఆదిరెడ్డి, ఇరిగేపల్లి గ్రామము, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన అతను వెలిమినేడు సమీపంలో రాంకీ ఎస్టేట్స్ నందు సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తునాడు. అతడు కిరాయికి ఉండే ఇంట్లో బట్టలు ఆరేసే సమయం లో జె వైర్ కు కరెంట్ వచ్చి దాని తో మృతుడికి ఎలెక్ట్రిక్ షాక్ తో ఆదివారం చనిపోయాడు. ఈ విషయం పై అతని తల్లి జంగా సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు చిట్యాల పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

## వాన దేవుడా కరుణించయ్య....

**వర్షాలు కురవాలని**

**శివలింగానికి జలాభిషేకం**



**ఆత్మకూర్ ఎం జూలై 14 (ప్రజా జ్యోతి)** వరుణ దేవుని కటాక్షం కోసం వర్షాలు సమృద్ధి కురవాలని రైతులు పాడిపంటలతో ఆనందంతో ఉండాలని ఆత్మకూర్ మండల కేంద్రంలో ఉన్న శివాలయంలో శివలింగానికి ఆత్మకూరు గ్రామ ప్రజలు ఇంటికో బింద నీళ్లతో స్వామివారికి జలాభిషేకం నిర్వహించారు... కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గుండె గాని ఐలయ్య గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అఖిలపక్ష నాయకులు గ్రామ పెద్దలు యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం రద్దు చేయాలి

**నాంపల్లి, జులై, 14(ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి మరియు జిల్లా కుటుంబ సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్, జిల్లా కార్యదర్శి గేర నరసింహ సారథ్యంలో టిఎస్ యుటిఎఫ్ మండల సభ్యత్వ మరియు జనరల్ ఫండ్ క్యాంపెనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా టీఎస్ యుటిఎఫ్ పనిచేస్తుందన్నారు. అక్రమ డిప్టేషన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల పాలిటి శాపంగా మారిన కాంట్రిబ్యూషన్ పెన్షన్ రద్దుచేసి పాత పెన్షన్ వర్తింపజేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మెకాలానికి సంబంధించిన జీతం వెంటనే చెల్లించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద జీతాలు చెల్లించాలని, కారుణ్య నియామకాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఆగిపోయిన ప్రమోషన్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, ప్రమోషన్లలో పారదర్శకత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో



భాగంగా మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు యుటిఎఫ్ సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కస్పరాజురాజ వెంకన్న, ఉపాధ్యక్షులు కృష్ణవేణి, కోశాధికారి శ్రవణ్ కుమార్, ఎఫ్. డబ్ల్యూ.ఎఫ్ కన్వీనర్ యాదయ్య మరియు సీనియర్ నాయకులు లక్ష్మణ్, మోడల్ స్కూల్ జిల్లా బాధ్యులు, వెంకటేశ్వర్లు, కస్తూరిబా స్పెషల్ ఆఫీసర్ అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లారీ అసోసియేషన్ ఎన్నికపై ఖండించిన లారీ ఓనర్లు

**చిట్యాల జులై 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండల లారీ అసోసియేషన్ ఎన్నికను తప్పు దోవ బట్టి కొందరు తప్పుడు కమిటీలను వేసుకొని ప్రచారం చేసుకుంటున్నారని లారీ అసోసియేషన్ ఓనర్లు ఆదివారం పత్రికా సమావేశం నిర్వహించి తెలియజేశారు. 2001 నుండి ఇప్పటివరకు లారీ అసోసియేషన్ ఎన్నిక పారదర్శకంగా జరుగుతూ ఉంటే కొందరు వ్యక్తులు దాన్ని తప్పుదోవ పట్టించి సొలోభాలకు అనుకూలంగా లారీ ఓనర్స్ మద్దతు లేకుండానే వారికి వారే కమిటీ వేసుకొని ప్రచారం చేసుకోవడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 64 మంది లారీ ఓనర్స్ సభ్యులు ఉండగా 44 సభ్యుల ఆమోదించి గౌరవ అధ్యక్షుడిగా జమ్మల శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షుడిగా జగిని బిక్షం రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆవుల మల్లేష్ యాదవ్, కోశాధికారిగా గురుజ జంగయ్య గౌడ్ లాను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, సదరు కొంత మంది సభ్యులు 15 మందిని మభ్యపెట్టి వారు అధ్యక్షుడిగా ప్రకటించుకొని



ప్రచారం చేసుకోవడం సరైనది కాదని అన్నారు. ఆ ఎన్నిక సరైనది కాదు ఆ ఎన్నిక చెల్లదు అని తెలిపారు. నూతన కమిటీని పూర్తి స్థాయిలో ఎన్నుకొని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్లు ఆర్. జగన్, బొడ్డు యాదయ్య, శంకర్, మాధవరెడ్డి, అమరేందర్, శ్రీనివాస్, బషీర్, రాములు, ఆవుల నరసింహ, అజయ్ కుమార్, బొడ్డు శంకర్, పంతంగి శ్రీనివాస్, కుమార్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# అసోసియేషన్ ను డాన్సర్లు సద్వినియోగం చేసుకోవాలి.

**-సినీ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్**

**సభ్యులకు ఐడి కార్డులు పంపిణీ**

**మిర్యాలగూడ, జులై 14, (ప్రజాజ్యోతి):** తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ ను జిల్లా డాన్సర్లు సద్వినియోగం చేసుకోవాలని సినీ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ ఎస్సార్ నగర్ లోని భాను వరల్డ్ స్టూడియోలో నల్గొండ జిల్లా డాన్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులకు నల్గొండ జిల్లా డాన్స్ మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాత బోయిన శేఖర్ ఆధ్వర్యంలో ఐడి కార్డులను కమిటీ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ అనేది జిల్లా,రాష్ట్రస్థాయి లోనే కాకుండా దేశంలోనే ఉందని, దీని ద్వారా డ్యాన్సును ప్రొఫెషనల్ గా ఎంచుకున్న వారికి చాలా అవకాశాలు కల్పిస్తుందని వారన్నారు. అనంతరం గణేష్ మాస్టర్ ని నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు శాలువాతో




సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా సెక్రెటరీ కలకొండ రాము, జిల్లా ట్రెజరర్ వీరు, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు అలుగుబెల్లి వెంకట్,ఏడు కొండలు, హనుమంతు,రాహుల్, శివ తదితరులు పాల్గొన్నారు.

## అవంతిపురం గిరిజన బాలికల గురుకులం పరిధిలో ఉన్న గట్టును తొలగించాలంటూ...!

**కలెక్టర్ కు వినతి చేసిన ఎస్ ఎఫ్ ఐ నాయకులు**



**మిర్యాలగూడ, జులై 14, (ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల పరిధిలో ఉన్న గట్టును తొలగించాలని సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ గురుకులం ఆవరణలో గట్టు ఉండడం వల్ల విషపూరితమైన పాములు తేళ్లు సంచరి స్తూన్నాయని, ద్యార్థినిలుభయ భ్రాంతులకుగురవు తున్నారన్నారు. రెండు రోజుల క్రితం విషపూరితమైన పాము పాఠశాలలో చొరబడి విద్యార్థులనుఇబ్బందులకు గురిచేసిందన్నారు గట్టు ఉండటం వల్ల గిరిజన విద్యార్థులు ఆడుకోవడానికి ఆట స్థలం లేక మానసిక శారీరిక దృఢత్వాన్ని కోల్పోగలుగుతున్నారన్నారు. బాలికల పాఠశాలలో పురుష ఉపాధ్యాయుడు ఉండడం వల్లవిద్యార్థినిలు ఇబ్బందికిగురవు తున్నారన్నా రు. జిల్లా కలెక్టర్ గిరిజన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో ఆశ్రమ పాఠశాల పరిధిలో ఉన్న గట్టును తొలగించి, మహిళా విద్యాసంస్థలో పురుష ఉపాధ్యాయుడిని కాకుండా మహిళా ఉపాధ్యాయురాలు ను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్,రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**సంస్థాన్ నారాయణపురం, జులై 14, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఇద్దరికీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. దోర్నాల సాయి భరత్ కుమార్ కు 60 వేలు, కర్నాటి నరేష్ కు 33 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జెక్కిడి చంద్రారెడ్డి, మందుగుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, నోముల మాధవరెడ్డి, ఉప్పల లింగస్వామి, కొండేటి నరసింహ, రాచకొండ రమేష్, శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## బహుజనగణమన పుస్తక ఆవిష్కరణ.



**మునగాల జులై 14 (ప్రజా జ్యోతి):**-బీసీ కమిషన్ మాజీ సభ్యులు తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్ రచించిన బహు జన గణ మన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని మునగాల మండల కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్ మిత్రులు పందిరి నాగిరెడ్డి , కాసర్ల కోటేశ్వరరావు,యుగంధర్ రెడ్డి ,ప్రభాకర్, అజయ్ కుమార్ ,కోల ఉపేందర్, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, వేనేపల్లి వీరబాబు , శంకర్ సార్ పునుగోటి రంగా,ఎస్ఎస్ రావు ,సిరికొండ శ్రీనివాస్, బుర్రి శ్రీరాములు, ఓరుగంటి రవి ,గంధం సైదులు, గడ్డం లింగయ్య ,ఉడుం కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ



**నాగారం జూలై 14 ప్రజా జ్యోతి.** కొత్త రేషన్ కార్డులో పంపిణీకై ఈ రోజు తిరుమలగిరి మున్సిపాలిటీ పట్టణ కేంద్రానికి వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి ఆదివారం బహిరంగ లేఖ వ్రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నేటికీ అమలు చేయాలని ఆరోపించారు. తక్షణమే ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో వెంటనే అమలు చేయాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు గత రబిలో ఎస్సారెస్పీ ద్వారా నీరు రాకపోవడంతో వేలాది ఎకరాల్లో వరి పంట ఎండిపోయిందని ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించ లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.వానకాల సీజన్ ప్రారంభమైనందున ప్రభుత్వం వెంటనే ఎస్ఆర్ఎస్పి ద్వారా నీటిని విడుదల చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని కాపాడాలని కోరారు. నియోజవర్గంలో ఉన్న పెద్ద చెరువులు రిజర్వాయర్ లుగా చేసి తద్వారా ఏడాదికి రెండు పంటలకు సాగునీరు అదే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో బస్సు డిపో తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. నియోజవర్గం లో అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం లేదన్నారు.దీంతో అనేక గ్రామాల ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి 24 గంటలు వైద్యం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. తిరుమలగిరి లేదా తుంగతుర్తి మండల కేంద్రాల్లో 100 పడకల ఆసుపత్రిని నిర్మలించాలన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలన్నారు అని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గం కు మంజూరైన గురుకుల పాఠశాలకు నియోజకవర్గ పరిధిలో సొంత బిల్డింగులు నిర్మాణం చేపట్టాలన్నారు. తిరుమలగిరి మండల కేంద్రాల్లో ప్రభుత్వం అతిధి గృహాన్ని వెంటనే నిర్మాణం చేపట్టాలని కోరారు. నూతనంగా ఏర్పాటైన నాగారం మద్దిరాల మండలాలు ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మలించాలన్నారు. నాగారం మండలం ఫణిగిరి గ్రామం నుండి మామిడిపల్లి కంకర రోడ్డును బీటీ రోడ్డు చేయాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో కొన్ని మండల కేంద్రాలలో కట్టిన డబల్ బెడ్ రూమ్ లు అర్హులైన నిరుపేదలకు పంపిణీచేయాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లులు అర్హులైన నిరుపేదలందరికీ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో కేజీబీవిల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీసం వేతనము 26 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

## పాఠశాల లో కళాశాలను విలీనం చేసే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి




**ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండలం కమిటీ డిమాండ్**

**దామరచర్ల, జులై 14,(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ గిరిజనగురుకుల పాఠశాల విద్యార్థులను కళాశాలలో విలీనం చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పేద గిరిజన విద్యార్థులు విద్యను దూరం చేస్తున్న విధంగా ఉందన్నారు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ప్రతి సంవత్సరం సుమారు 250 విద్యార్థినిలు ఉచిత విద్యను కోల్పోవడం జరుగుతుందన్నారు ప్రభుత్వము విద్యను ఉచితంగా అందించడం కాకుండా ప్రభుత్వ విద్యను తూట్లు పొడిచేటట్టు నిర్ణయం తీసుకోవడం గిరిజన విద్యార్థుల పట్ల సౌతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు దామరచర్ల మండల కేంద్రంలో ఉన్న గిరిజన గురుకుల కళాశాల భవనం కెపాసిటీ 350, ఈ భవనంలో బాత్రూంలు, టాయిలెట్లు సరిపడా లేక, ఉన్న బాత్రూంలో పైన టాప్ లేక సరైన నీటి సౌకర్యం లేకుండా విద్యార్థినిలు అనేక ఇబ్బందులతో గురవుతున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు లేకుండా గిరిజన విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్నారు అన్నారు. ఈ విషయం తెలిసిన అధికారులు సౌకర్యాలు కల్పించకపోగా గిరిజన కళాశాల విద్యార్థులను మెర్జ్ చేసే ప్రక్రియను తీసుకోవడం అంటే గిరిజన విద్యార్థుల పట్ల ఏ విధంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతుందన్నారు. ప్రభుత్వమే ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని వారు కోరారు. వెనక్కి తీసుకొని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివ కార్తీక్ మహేష్ అశోక్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన గణమన"పుస్తక ఆవిష్కరణ.



**నడిగూడెం, జులై 14 ,ప్రజా జ్యోతి:** తెలంగాణ తొలి బీసీ కమిషన్ మాజీ సభ్యుడు సాహిత్య అకాడమీ మాజీ చైర్ పర్సన్ ప్రముఖ కవి రచయిత బహుజన కవి నడిగూడెం వాసి జూలూరు గౌరీ శంకర్ రచించిన బహుజన గణమన అనే దీర్ఘ కవిత గ్రంథాన్ని తన చిన్ననాటి స్నేహితుడు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎండి ఖలీల్ అహ్మద్ మండల కేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు.సోమవారం మండలంలోని పలు గ్రామాలలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రంథాన్ని వివిధ చేతి వృత్తుల వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ,కొల్లు పాపయ్య చౌదరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు శోభన్ కుమార్,ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు మౌలానా అహ్మద్, మీరాజుద్దీన్, గ్రామస్తులు వెంకటాచారి, జూలూరు బాబు, బోనగిరి ఉపేందర్, ఎండి రఫీ, గ్రామ పంచాయతీ కార్మికులు చిమట నాగరాజు, వెంకన్న, రామకృష్ణ పాల్గొన్నారు.

## అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏ.ఐ.సి.టి.ఈ - ఏ.టి.ఏ.ఎల్ వారి ఆధ్వర్యంలో ఆరు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభం



**అనంతగిరి,జులై 14(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏ.ఐ.సి.టి.ఈ ఏ.టి.ఏ.ఎల్ వారి సౌజన్యంతో సివిల్ ఇంజనీరింగ్ మరియు హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా ఆరు రోజులు అనగా జులై 14 వ తేదీ నుండి జూలై 19 వ తేదీ వరకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం సోమవారం నాడు ప్రారంభమైనది ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సురేష్ కుమార్ మరియు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నానో స్పాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాదుకు చెందిన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ అశోక్ చింతకుంట్ల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ చింతకుంట్ల మాట్లాడుతూ భవిష్యత్ తరాల వారికి నానో మెటీరియల్ తో దృఢమైన మరియు సౌజన్యకరమైన నిర్మాణాలకు తగిన నైపుణ్యాలను ప్రాక్టికల్ గా వివరించారు విశాఖపట్నం, ఖమ్మం, కడప, వరంగల్ ప్రాంతాల నుంచి 51 మంది అధ్యాపకులు మరియు పరిశోధనా విద్యార్థులు హాజరైనారు ఈ కార్యక్రమాన్ని సివిల్ విభాగాధిపతి ఎస్ నరేష్ మరియు హుమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ షేక్ ఉమర్ పాషా పర్యవేక్షించారని తెలిపారు

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావుకు స్వాగతం పలికిన నాయకులు

**చిట్యాల జులై 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావు నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా వెళ్తుండగా చిట్యాల పట్టణంలో కనకదుర్గ కూడలి లో బిజెపి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాజీ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తో కలిసి రామచంద్రరావు మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిజెపి చిట్యాల పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి నగరికంటి మొగులయ్య, కంబాలపల్లి సతీష్, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పట్టణ కమిటీ అందరు పాల్గొని రామచంద్రారావు కు శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాస శ్రీనివాస్ చికిలామెట్ల అశోక్, కన్నీబోయన మహాలింగం, రుద్రవరం లింగస్వామి, కూరెళ్ల శ్రీను, బోడిగే అశోక్,



పల్లె వెంకన్న, కందటి చంద్ర రెడ్డి, గంజి గోవర్ధన్, వెంకన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి శంకర్, గోపాల్, బీజేపీ చిట్యాల మండల, రామన్నపేట నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు,పుస్తకాలు పంపిణీ

**అనంతగిరి,జులై 14(ప్రజాజ్యోతి):** అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో సోమవారం నాడు ఆశాజ్యోతి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎస్వీ విద్యాసంస్థల వైస్ చైర్మన్ గద్దె రఘు ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ వాయిల సింగవరం ఎంపీపీఎస్ వాయిల సింగవరం ఎంపీ పీ ఎస్ హెచ్ డబ్ల్యు వాయిల సింగవరం పాఠశాల ల విద్యార్థులకు 200 బ్యాగులు,1200 నోటు పుస్తకాలు ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంచనైనది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాజ్యోతి ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయమని కొని ఆడినారు ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ వాయిల సింగవరం, జిహెచ్ఎం చలసాని శేఖర్,అనంతగిరి మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర రావు,సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు,ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ బి బావసింగ్, ప్రాథమిక పాఠశాల 2 హెడ్మాస్టర్ ఆర్ జ్యోతి,గద్దె రఘు టీచర్ దాములూరి సుబ్బారావు, జడ్.పి.హెచ్.ఎస్



పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సుంకరి వీరమ్మ,గుండ్లపల్లి వెంకన్న, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు అనంతరం స్కూల్ ఆవరణలో మండల విద్యాశాఖ అధికారి తల్లాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగినది

# బీ.సీలకు సమన్యాయం జరిగినప్పుడే గౌరీ శంకర్ రాసిన బహుజనగణమన" దీర్ఘ కవిత కు న్యాయం

బీసీల ప్రపంచాన్ని బీ.సీ.లే నిర్మించు కోవాలి

నూర్ భాష సంఘం కోదాడ ఆధ్వర్యంలో ఘనంగా పుస్తక ఆవిష్కరణ




**కోదాడ టౌన్,జూలై 14 (ప్రజా జ్యోతి):** బీసీల ప్రపంచాన్ని బీ.సీ.లే నిర్మించుకోవాలని కోదాడ పట్టణ ప్రముఖ న్యాయవాది షేక్. రహీం అన్నారు. సోమ వారం కోదాడ పట్టణం లోని"శ్రీ విజన్ కంటి ఆసుపత్రి" ఆవరణలో నూర్ భాష సంఘం కోదాడ అధ్వర్యంలో ప్రముఖ కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్ రచించిన బహుజనగణమన" దీర్ఘ కవిత పుస్తకావిష్కరణ చేసి మాట్లాడారు. బహు జనులందరు కలిసికట్టుగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని, ఐక్యంగా కలిసి కట్టుగా ముందుకు నడవాలని పిలుపు నిచ్చారు.హిందీ ఉపాధ్యాయుడు షేక్ . పీర్ సాహెబ్ మాట్లాడుతూ రాజకీయ, ఆర్థిక, సామాజిక, న్యాయ రంగాలలో బీ.సీలకు సమన్యాయం దక్కినప్పుడే గౌరీ శంకర్ రాసిన బహుజనగణ మనకు న్యాయం చేకూరుతుందన్నారు. బడుగులకు రాజ్యాధికారం రావాలని గౌరీ శంకర్ ఆర్ధతతో కవిత్వం రాశారని ఆయన అన్నారు. తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.రేణువులన్నీ ఇసుక తుఫాన్ అయి దూకాలని, దార పోగులన్నీ మోకులై చుట్టేయాలని అలాంటి చైతన్యం బహుజనుల్లో రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజన్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు షేక్. మదీనా మీరా, షేక్ దాదావలి, షేక్ అహమ్మద్ అలీ, షేక్ సాదిక్ మొదలగువారు పాల్గొన్నారు.

## దోస్త్ దరఖాస్తు గడువు పొడిగించాలి

ఉన్నత విద్యా మండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ బాలకిష్టా రెడ్డి కి విజ్ఞప్తి



**మిర్యాలగూడ, జులై 14,(ప్రజాజ్యోతి):** ఎంసెట్ కౌన్సిలింగ్ ను దృష్టిలో పెట్టుకొని డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఉద్దేశించిన దోస్త్ దరఖాస్తు గడువును పొడిగించాలని కోరుతూ సోమవారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ బాలకృష్ణా రెడ్డిని తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ తో కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ఆగస్టు మొదటి వారం వరకు ఎంసెట్ చివరి కౌన్సెలింగ్ ప్రవేశాలకు అవకాశం ఉందని,ఎవరికైనాఎంసెట్లో సీటు దక్కనివారు,గతంలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు డిగ్రీ చదువుకునే అవకాశం కోల్పోతారని అన్నారు. విద్యార్థులు ఒక సంవత్సరం విద్యా సంవత్సరం నష్టపోయే ప్రమాదం ఉందని కనుక విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గడువు పొడగించాలనివినతిపత్రంలో జాజుల కోరారు.

## కత్రం నిర్మల మృతి బాధాకరం

\- నివాళులర్పించిన ఎర్నేని



**అనంతగిరి, జులై 14(ప్రజాజ్యోతి):** కత్రం నిర్మల మృతి బాధాకరమని కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం అనంతగిరి మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కత్రం నారాయణరెడ్డి కోదాడ పబ్లిక్ క్లబ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి పబ్లిక్ క్లబ్ ను అభివృద్ధి చేయటంలో కృషి చేశారని కొనియాడారు. నారాయణరెడ్డి భార్య కత్రం నిర్మల మృతి చెందడం పట్ల ఎర్నేని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు.వారి వెంట కొనతం శ్రీనివాస్ రెడ్డి, సుంకరి నాగయ్య, రావెల్ల కృష్ణారావు పాల్గొన్నారు

## బహుజనగణమన పుస్తక ఆవిష్కరణ.



**మునగాల జులై 14 (ప్రజా జ్యోతి):-** బీసీ కమిషన్ మాజీ సభ్యులు తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్ రచించిన బహు జన గణ మన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని మునగాల మండల కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్ మిత్రులు పందిరి నాగిరెడ్డి , కాసర్ల కోటేశ్వరరావు,యుగంధర్ రెడ్డి పాపయ్య, వేనేపల్లి వీరబాబు , శంకర్ సార్ పునుగోటి రంగా,ఎస్ఎస్ రావు ,సిరికొండ శ్రీనివాస్, బుర్రి శ్రీరాములు, ఓరుగంటి రవి ,గంధం సైదులు, గడ్డం లింగయ్య ,ఉడుం కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టు లే నల్లగొండ జిల్లాకు నీళ్లు అందిస్తున్నాయి






**సూర్యాపేట జిల్లా (తిరుమలగిరి),జూలై 14 (ప్రజా జ్యోతి):** పౌరుషాలు చూపించిన నాయకులు ఉన్న నేల నల్లగొండ జిల్లాలోని పోరాటాల పురిటి గడ్డ నుండి రేషన్ కార్డుల పంపిణీ చేసుకోవడం అంటే చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ తిరుమలగిరి మండల కేంద్రంలో లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చి సన్నబియ్యం రాష్ట్రవ్యాప్తంగా ఇస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈరోజు యావత్ తెలంగాణ రాష్ట్రానికి ఒక పర్వదినం అని, పోయిన ఉగాది పండుగ రోజున రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని హుజూర్నగర్ నియోజకవర్గంలో పంపిణీ చేయగా నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో రేషన్ కార్డులను పంపిణీ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. 80% జనాలకి కడుపునిండా అన్నం పెట్టే సన్న బియ్యం పథకం చాలా గొప్పది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 5.61 లక్షల కొత్త రేషన్ కార్డులు అందిస్తుండగా 3.10 కోట్ల మందికి ఆహార భద్రతను అందిస్తూ ఒక్కొక్కరికి 6 కేజీల సన్న బియ్యం ఇస్తున్నామంటే ఇది పేదల సంక్షేమంపై కాంగ్రెస్ పార్టీ వజ్ర సంకల్పం అన్నారు. అంతకుముందు నియోజకవర్గంలో రూ.34.20 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఉన్నాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టు లే నల్లగొండ జిల్లాకు నీళ్లు అందిస్తున్నాయని కానీ, కెసిఆర్ నాటి ప్రభుత్వం కట్టిన కాలేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలో కూలేశ్వరంగా తయారైందని ఎద్దేవ చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతు భరోసా ఇవ్వడం లేదని ఇంటింటికి వెళ్లి దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదును అందించి బిఆర్ఎస్ నాయకుల చెంప చెల్లుమనిపించింది అన్నారు. పదేళ్లు అధికారం ఇస్తే గోదారి నీళ్లు ఈ ప్రాంతానికి ఎందుకు తీసుకురాలేదని మండిపడ్డారు. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క రేషన్ కార్డు అయిన ఇచ్చిందా అని ప్రశ్నించారు. కానీ నేడు ప్రజా ప్రభుత్వం లక్షలాదిమంది పేదలకు సన్న బియ్యం ఇస్తుంటే ఓర్వలేక పోతున్నారని అన్నారు. సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని గత ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను వంచిస్తే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. నేడు మహిళలు పెట్రోల్ బంకులు ఆర్టీసీ బస్సులు సోలార్ పవర్లను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నరని ఈ సందర్భంగా సోదరీమణులను అభినందించారు. ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.వరి ధాన్యం ఉత్పత్తి లో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. 18 నెలల్లో ఉచిత బస్సు ప్రయాణానికి రూ.6500 కోట్లు ఖర్చు చేసిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. నాడు గంజికి కష్టమైన వ్యక్తి ఇవాళ బెంజ్ కార్లో ఎలా తిరుగుతున్నారో చెప్పాలన్నారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మ శాంతిస్తుందని తెలిపారు.రూ. 50 వేల తో తుంగతుర్తి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన సామేలును 60 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించిన ఘనత ఈ ప్రాంత ప్రజలది అన్నారు. ఈ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా పెద్దన్నగా అండగా నిలిచి వారికి వెన్నుదన్నుగా నిలవాలని ఎమ్మెల్యేకు సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానాన్ని గెలుచుకునే విధంగా ప్రతి నాయకుడు కార్యకర్త కార్యదీక్షులై ముందుకెళ్లాలన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోరినట్లుగా తుంగతుర్తి నియోజకవర్గం రూ 200 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ...దేవాదుల నుండి గోదావరి జిల్లాలు తుంగతుర్తి కి తీసుకురావడంలో ముఖ్యమంత్రి సహకరించి ప్రకటించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచన మేరకు ముఖ్యమంత్రికి ఉత్తంకుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.త్వరలోనే పునాది కాల్వ పనులను పూర్తి చేసి తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రతి ఒక్క ఎకరానికి భునాది కాలువ నీళ్లు తీసుకువచ్చి సస్యశ్యామలం చేస్తామన్నారు.అదేవిధంగా కేతిరెడ్డి కాలువను పూర్తిగా పూడిక తీయవలసిన అవసరం ఉందనీ దాని కింద రెండువేల ఎకరాలు ఉన్నాయని త్వరలోనే ఆ పనులను పూర్తి చేసి ఈ ప్రాంత రైతులను ఆదుకుంటామని తెలిపారు.కాలేశ్వరం ప్రాజెక్టు కట్టింది బిఆర్ఎస్ హయాంలోనే కూలింది బిఆర్ఎస్ హయాంలోని మండిపడ్డారు.అధికారంలోకి వచ్చిన తర్వాత పోయిన వాన కాలంలో 66.7 లక్షల ఎకరాల్లో రికార్డు స్థాయిలో వరి ధాన్యం పండించినట్లు తెలిపారు.తుంగతుర్తి నియోజకవర్గానికి తప్పనిసరిగా నీటిపారుదల విషయంలో చెరువులను మరమ్మతు చేపిచ్చి ఈ రైతులను ఆదుకుంటామని మాటిచ్చారు. తుంగతుర్తి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహకారంతో మీ అందరి ఆశీస్సులతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉత్తంకుమార్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్,ఎంపీ లు చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యేలు యశస్వి రెడ్డి, బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, బత్తిని లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, మురళి నాయక్, శంకర్ నాయక్, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, యాదాద్రి జిల్లా సురేందర్ రెడ్డి,మూడు జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,జిల్లా నాయకులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా "బ్రిడ్జి నిర్మాణంకై మోక్షం ఎప్పుడో"



**భూదాన్ పోచంపల్లి, జులై 14 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వాలు మారినా బ్రిడ్జి నిర్మాణనికి మోక్షం లభించకపోవడంతో పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని జలాల్ పూర్ మెహర్ నగర్ గ్రామాల మధ్య ఉన్న చిన్న ఏటి వద్ద బ్రిడ్జి నిర్మాణానికి సోమవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంచాల మధు మాట్లాడుతూ గతంలో వర్షం రావడం వల్ల రోడ్డు మొత్తం కొట్టుకుపోయి వాహనాలు వెళ్లకుండా గ్రామానికి వెళ్లాలంటే సుమారు పది కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వచ్చిందని అన్నారు. సిపిఎం పోరాట ఫలితంగా గతంలో తాత్కాలికంగా రోడ్డు మరమ్మతులు చేపట్టి వదిలేసి నేటి వరకు బ్రిడ్జి నిర్మించడం కోసం అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని ఎలాంటి ప్రయత్నం కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షం వస్తే మళ్లీ రోడ్డు కొట్టుకుపోయి వేరే గ్రామాల నుండి తిరిగి మెహర్ నగర్ గ్రామానికి వెళ్ళవలసి వస్తుందని అన్నారు. మూసి వంతెన కాడ రోడ్డు సరిగ్గా లేక గ్రామానికి బస్సు సౌకర్యం కూడా లేక విద్యార్థులు విద్యను అభ్యసించడం కోసం వెళ్లాలంటే జలాల్పురం వరకు నడుచుకుంటూ వెళ్లి బస్సు కు వెళ్లాల్సి వస్తుంది వెంటనే సంబంధిత అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి కోట అశోక్ నాయకులు కోట రమేష్ సిల్వర్ లాలయ్య నరసింహ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్




**మునగాల జులై 13 (ప్రజా జ్యోతి):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన హామీలను అమలు చేయలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు బచ్చల కూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరుమలగిరి లో ఏర్పాటుచేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా మండలంలో సిపిఎం పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేయటానికి ప్రజాతంత్ర వాదులు ఖండించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్నా రాష్ట్రం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విపలమైందని అన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ నిరంతరం కొనసాగించాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినారు

అరెస్టు చేయబడిన వారిలో సిపిఎం పార్టీ మండల కమిటీ సీనియర్ నాయకులు చందా చంద్రయ్య, బోళ్ళ కృష్ణారెడ్డి, దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ సాధన కోసం కరపత్రం ఆవిష్కరణ

**రామన్నపేట,జులై 14 ప్రజా జ్యోతి.** నియోజకవర్గ సాధన కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్ వద్ద విద్యార్థులు ఉద్యమకారులు సాధన సమితి సభ్యులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ 2008లో డీలిమిటేషన్ ఉందని రామన్నపేట నియోజకవర్గం రద్దు చేయడం జరిగింది అని తెలిపారు. అయితే పునర్విభజనలో భాగంగా పాత నియోజకవర్గం అయిన రామన్నపేట ను, మళ్లీ నియోజకవర్గంగా చేయడానికి అన్ని విధాల అవకాశాలు, ఆఫీసులు, కోర్టు లు, డిగ్రీ కాలేజ్ ఉన్నందున మనందరం ఐక్యమత్యంతో ఉండి మన నియోజకవర్గ సాధన కోసం అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా కార్యక్రమాలు రూపొందించి మన నియోజకవర్గాన్ని సాధించుకోవాలని అఖిలపక్ష పార్టీల నాయకులు కోరారు. ఈ కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, డీఎస్పీ జిల్లా అధ్యక్షులు, నల్ల నరేందర్ , బిజెపి మండల మాజీ అధ్యక్షులు పల్లపు దుర్గయ్య సిపిఐ జిల్లా నాయకులుఎర్ర రమేష్, టిడిపి మండల అధ్యక్షులు ఎండి ఫజల్,పోతరాజు శంకరయ్య, గంగాపురం యాదయ్య, పిఆర్పిఎస్ మండల అధ్యక్షులు



వర్కాల గోపాల్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్, టిఆర్ఎస్వి నాయకులుజెట్టి శివప్రసాద్, వివిధ పార్టీల నాయకులు బత్తుల సత్తయ్య, బాలగోని గణేష్, శ్రీ రామోజీ నరసింహ చారి, బందెల అశోక్,బాలగోని నరసింహ, కళ్లెం రామచంద్రం, వీరమల్ల ముత్తయ్య, రాపోలు రమేష్, అమరేందర్ రెడ్డి,ఆకటి శంకర్, ఎర్ర బిక్షపతి, చినపాక రమేష్, కూనూరు కృష్ణ, ఆవుల నరేందర్, వీరమల్ల సత్యనారాయణ, ఎస్ తిరుమలేశ్, బాసాని రాజు, మధు,ఉపేందర్, శివ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల మహా గర్జనకు బయలుదేరిన నడిగూడెం మండల వికలాంగులు

**నడిగూడెం ,జులై 14, ప్రజా జ్యోతి:** సూర్యాపేటలో గౌరవనీయులు పద్మశ్రీ అవార్డు గ్రహీత అన్న మందకృష్ణ మాదిగ వికలాంగుల మహా గర్జన మీటింగుకు రావడం జరుగుతుంది 4000-నుండి 6000 పెన్షన్ కొరకు సూర్యపేట జిల్లాలో అన్ని గ్రామాల నుండి వస్తున్న సందర్భంగా నడిగూడెం మండలం నుండి అన్ని గ్రామాల వికలాంగులు బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్ ఎస్ పి మండల అధ్యక్షులు మిట్టగనుపుల మోషే మాదిగ జండా ఊపి ఆ మీటింగ్ కు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు నూక పొంగు గురవయ్య మాదిగ పాల్గొన్నారు అన్ని గ్రామాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది వారితో పాటు ప్రతి ఊరు నుండి వికలాంగులు ఆటోలో బయలుదేరారు ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల కార్యదర్శి కృష్ణమూర్తి



కలింగరావు సైదులు కిన్నెర రఘుపతి కిన్నెర సాయి బాబా వృద్ధులు సీతారాములు పుల్లయ్య లింగయ్య గోవిందు తదితరులు పాల్గొన్నారు...

# పేకాటరాయుళ్ల అరెస్ట్

-ఆరుగురుపై కేసు నమోదు

-మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్

**మునగాల జులై 14 ప్రజా జ్యోతి):-**మునగాల మండలం కలుకోవ గ్రామానికి చెందిన బహార్ పేకాట ఆడుతున్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో కలుకోవ గ్రామంలోని సురభి సతీష్ ఇంటి దగ్గర కొందరు వ్యక్తులు బహార్ పేకాట ఆడుతున్నారు అనే సమాచారంతో రైడ్ చేయగా అదే గ్రామానికి చెందిన సురభి సతీష్, తొండల వీరబాబు ,సురభి వెంకటేశ్వర్లు ,బచ్చలకూరి సత్యములను పట్టుకోవడం జరిగిందని మరియు సురభి రమేష్,







అమరగాని శ్రీను అక్కడి నుండి పారిపోవడం జరిగిందని పై నలుగురు నుండి 1700 రూపాయలు డబ్బులు మరియు ఆరు సెల్ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ,ఆరుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం.



**మునగాల జులై 14 ప్రజా జ్యోతి):-** మునగాల మండలం ముకుందాపురం గ్రామ లోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో ఆకుపాముల గ్రామానికి చెందిన చెల్లా ఏడుకొండలు సుజాత దంపతుల కుమార్తె చెల్లా అనిత పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ ,ఇన్చార్జి జ్యోతి ,ఎమ్మెస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈవో సేకు శ్రీనివాసరావు, అనిత బ్రదర్స్, చల్లా గణేష్, వాసు మరియు ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞలు తెలిపిన లబ్ధిదారులు



**మునుగోడు: జూలై, 14,(ప్రజా జ్యోతి )న్యూస్..**మునుగోడు పట్టణానికి చెందిన సుమారు పదిమందికి ఒకేసారి శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లబ్ధిదారులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి చండూర్ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, పాల్వాయి జితేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, పట్టణ అధ్యక్షులు ఆరెళ్ళ సైదులు,పట్టణ అధ్యక్షులు సాగర్ల లింగస్వామి,సైదులు ,అన్వర్, పందుల భాస్కర్, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మల్లేష్, విజయ్, దుబ్బ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగ యువతకు ఫ్రీ ట్రైనింగ్



**భూదాన్ పోచంపల్లి, జులై 14 (ప్రజాజ్యోతి)** మండలంలోని జలాల్ పూర్ గ్రామంలోని స్వామి రామానంద గ్రామీణ తీర్థ సంస్థలో నిరుద్యోగ యువతి యువకులకు ఫ్రీ ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ లక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బేసిక్ కంప్యూటర్స్, ఆటోమొబైల్స్, టూ వీలర్ సర్వీసింగ్, సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ సర్వీస్పై ఆసక్తి కలిగిన వారు అవసరమైన సర్టిఫికెట్లు తీసుకుని అప్లై చేసుకోవాలన్నారు.

# హాస్టల్ బిల్డింగ్ పైనుంచి దూకి విద్యార్థిని మృతి





హాస్టల్లో ఉండడం ఇష్టం లేక పారిపోయే ప్రయత్నంలో దుర్మరణం

సంఘటన స్థలాన్ని సందర్శించిన ఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఏసీపీ మధుసూదన్ రెడ్డి లు

బీసీ గురుకుల విద్యా సంస్థ జాయింట్ సెక్రటరీ శ్యాం ప్రసాద్ లాల్

విద్యార్థిని మృతి పై విచారణ చేసి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేస్తాం...

బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది

చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి

**చౌటుప్పల్ జులై 14 ( ప్రజా జ్యోతి )** చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేట గ్రామంలో ఉన్న బీసీ బాలికల గురుకుల పాఠశాలలో ఇటీవల నూతనంగా 5వ తరగతిలో చేరిన గద్వాల జిల్లా పీతలాపురం గ్రామానికి చెందిన విద్యార్థిని సంధ్య (10) హాస్టల్లో ఉండడం ఇష్టం లేక పారిపోయే ప్రయత్నంలో సోమవారం తెల్లవారుజామున హాస్టల్ బిల్డింగ్ పై నుంచి దూకగా పెద్ద బండరాళ్లపై పడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించిన సంఘటన తీవ్ర కలకలం రేపింది. సంఘటనకు సంబంధించి అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేట గ్రామంలో హైదరాబాద్, యాదాద్రి భువనగిరి రెండు జిల్లాలకు సంబంధించిన బీసీ బాలికల గురుకుల పాఠశాల నిర్వహించడం జరుగుతుంది, గద్వాల జిల్లాకు చెందిన విద్యార్థిని సంధ్య ఈ సంవత్సరం కొత్తగా పాఠశాలలో 5వ తరగతిలో చేరగా కొత్తగా చేరిన వారికి హోమ్ సిక్ హాలిడేస్ ఇవ్వడంతో ఆమె తల్లిదండ్రులు ఇంటికి తీసుకువెళ్లి ఆదివారం మధ్యాహ్నం తిరిగి పాఠశాలకు తీసుకువచ్చి చేర్పించి వెళ్లారు. కానీ బాలికకు హాస్టల్లో ఉండడం ఇష్టం లేదు. కొత్తగా పాఠశాలలో చేరిన విద్యార్థిని సంధ్య తోటి విద్యార్థులతో కలిసి చదువుకొని భోజనం చేశాక హాస్టల్ గదిలోకి వెళ్లి తన వస్తువులన్నింటినీ బ్యాగులో సర్దుకుంది. హాస్టల్ భవనంలోని రెండవ అంతస్తులో ఉంటున్న విద్యార్థిని సంధ్య అర్ధరాత్రి దాటాక పాఠశాల హాస్టల్లో ఉండడం ఇష్టం లేక పారిపోయే ప్రయత్నంలో బిల్లింగ్ నాలుగోవ ఫ్లోర్ పైకి వెళ్లి దూకేసింది. రాత్రి సమయం కావాడడంతో కింద ఏమీఉందో కూడా చూసుకోకుండానే పై నుంచి దూకడంతో ఉన్న బండరాళ్లపై పడి తీవ్రంగా గాయపడి అక్కడికి అక్కడే మరణించింది. బాలిక కింద పడిన సమయంలో ఎవరు గమనించలేదు. ఉదయం అందరూ లేచాక టిఫిన్ కి వెళ్లే



సమయంలో విద్యార్థిని సంధ్య కనిపించకపోవడంతో అందరూ హాస్టల్ గదులలో, హాస్టల్ చుట్టూ పరిసరాలలో సిబ్బంది వెతకగా హాస్టల్ వెనుక భాగంలో బండరాళ్ల మధ్యన సంధ్య మరణించి పడి ఉండడం గమనించి ప్రిన్సిపాల్ కు చెప్పారు. వెంటనే ఆమె చౌటుప్పల పోలీసులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థిని మృతదేహాన్ని పోలీసులు పంచనామ చేసి పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని మృతి పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ హాస్టల్ ముందు ఏబీవీపీ ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాల నాయకులు బాలిక కుటుంబానికి మద్దతుగా ధర్నాలు చేశారు. సంఘటన స్థలాన్ని చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి, బీసీ గురుకుల విద్యాలయ సంస్థ జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్, మండల తహసీల్దార్ వీరాబాయి, ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తదితర అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలను తెలుసుకున్నారు. మరణించిన బాలిక తల్లిదండ్రులతో, పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ఇతర సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడి వివరాలను సేకరించారు. విద్యార్థిని మృతి పై నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేస్తాం : చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేట గ్రామంలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో గద్వాల జిల్లాకు చెందిన విద్యార్థిని సంధ్య ఈ సంవత్సరం కొత్తగా పాఠశాలలో 5వ తరగతిలో చేరిన విద్యార్థిని సంధ్య హాస్టల్ బిల్డింగ్ పై నుంచి దూకి మరణించిన సంఘటనపై పూర్తి వివరాలను సేకరించి జిల్లా కలెక్టర్ కు నివేదికను అందజేస్తామని ఆర్డీవో శేఖర్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తామంతా ఉదయం నుంచి ఇక్కడే ఉండి విద్యార్థిని మృతికి సంబంధించిన వివరాలను సేకరించడం జరిగిందని, తాము అందరితో మాట్లాడి తెలుసుకున్న విషయాలను, తాము గుర్తించిన కూడిన నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందని, బాధ్యులపై చర్యలు ఉంటాయని ఆర్డీవో శేఖర్ రెడ్డి తెలిపారు.

# 17 రోజుల్లో 30 పుణ్యక్షేత్రాలు

**హైదరాబాద్ :** దేశంలో ఎన్నో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. వీటిని లైఫ్‌లో ఒక్కసారైనా కూడా చూడాలని భావిస్తారు. అయితే ఒక్కో పుణ్యక్షేత్రానికి వెళ్లడానికి కష్టం. అన్నింటిని కూడా ఒక ట్రిప్‌లో పూర్తి చేయాలని అనుకుంటారు. ముఖ్యంగా ప్రముఖ పుణ్య క్షేత్రాలైన అయోధ్యతో పాటు దాని చుట్టూ ఉన్న ఆలయాలను సందర్శించాలని భావిస్తారు.అలాంటి వారికి ఐఆర్‌సీటీసీ బెస్ట్ ప్యాకేజీని అందిస్తోంది. ఈ ప్యాకేజీలో మొత్తం 17 రోజుల్లో 30 పుణ్యక్షేత్రాలను సందర్శించవచ్చు. ఈ యాత్ర జులై 25వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ టూర్‌లో అయోధ్యతో పాటు వారణాసి, ప్రయాగ్‌రాజ్, నాసిక్, రామేశ్వరం వరకు ఈ టూర్ ఉంటుంది. మొత్తం 150 మంది ప్రయాణికులతో భారత్ గౌరవ్ డీలక్స్ ఏసీ టూరిస్ట్ ట్రైన్‌లో యాత్రకు తీసుకెళ్తారు. ఈ యాత్రకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 1,15,180 ఛార్జ్ చేస్తారు. ఈ ప్యాకేజీలో ఏసీ 3 టైర్‌లో హోటల్ గదుల్లో ట్రిపుల్ షేర్ అయితే రూ. 1,15,180, డబుల్ షేర్ అయితే రూ. 1,17,975, సింగిల్ షేర్ అయితే రూ. 1,37,545 ఛార్జ్ చేస్తారు. అదే ఏసీ 2 టైర్ అయితే ట్రిపుల్ షేర్‌లో రూ. 1,37,325, డబుల్ షేర్ రూ. 1,40,120, సింగిల్ షేర్ అయితే రూ. 1,59,690 అవుతుంది.ఏసీ 1 టైర్ అయితే రూ. 1,63,585 కి ట్రిపుల్ షేర్, డబుల్ షేర్ అయితే రూ. 1,66,380, సింగిల్ షేర్ అయితే రూ. 1,85,950 అవుతుంది. అదే 5 ఏళ్ల నుంచి 11 ఏళ్ల పిల్లలకు టికెట్ ధర అయితే రూ. 1,07,615 ఐఆర్‌సీటీసీ తీసుకుంటుంది.

## పవన్ వర్సెస్ ప్రకాష్ రాజ్

**బెంగళూరు :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ లేటెస్ట్ కామెంట్స్ సోషల్ మీడియాలో ప్రకంపనలు రేపుతున్నాయి. హిందీని రాజభాష అన్న పవన్ కళ్యాణ్.. దాన్ని ఆదరిస్తే తప్పేంటని అన్నారు. పవన్ కళ్యాణ్ కామెంట్స్ పై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కొందరు సమర్దిస్తుండగా మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. నటుడు ప్రకాష్ రాజ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ కి ఘాటైన కౌంటర్ ఇచ్చారు.గచ్చిబౌలి స్టేడియం వేదికగా 'రాజభాష విభాగం స్వర్ణోత్సవ సమ్మేళం' జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఆయన తన ప్రసంగంలో తెలుగు భాష తల్లి అయితే? హిందీ పెద్దమ్మ వంటిది. మాతృభాష ఇంట్లో కుటుంబ సభ్యులతో మాట్లాడుకోవడానికే, బయటకు వెళితే హిందీ భాష కావాలి అన్నారు. తెలుగు చిత్రాలు హిందీలో ఆదరించబడుతున్నాయి. అలాంటప్పుడు హిందీని మనం ఆదరిస్తే తప్పేంటి.. అని చెప్పుకొచ్చారు. తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాలు హిందీని నిర్బంధం చేయడాన్ని వ్యతిరేకిస్తున్న క్రమంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చర్చకు తెరలేపాయి.పవన్ కళ్యాణ్ హిందీ భాషను సమర్ధిస్తూ చేసిన కామెంట్స్ పై సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. బీజేపీ పార్టీకి పూర్తి అనుకూలంగా మారిన పవన్ కళ్యాణ్.. వారిచ్చిన స్క్రిప్ట్ ఫాలో అవుతున్నారని, గతంలో ఈయనే గో బ్యాక్ హిందీ అనే నినాదం చేశాడంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. అదే సమయంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను తప్పుబట్టాల్సిన అవసరం లేదు. హిందీ నేర్చుకోవడం వలన వచ్చిన నష్టం ఏమీ లేదు. నార్త్ ఇండియాలో సౌత్ విద్యార్థులు, ఉద్యోగులు హిందీ రాక పడే బాధలు తెలిస్తే ఇలా మాట్లాడరు.. అంటూ పవన్ కళ్యాణ్ కి కొందరు మద్దతు ప్రకటిస్తున్నారు.కాగా పవన్ కళ్యాణ్ కామెంట్స్ పై నటుడు ప్రకాష్ రాజ్ స్పందించారు. ట్విట్టర్ ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ పై ఘాటైన విమర్శలు చేశాడు. పవన్ కళ్యాణ్ కామెంట్స్ కి సంబంధించిన వీడియో షేర్ చేసిన ప్రకాష్ రాజ్? 'మరీ ఈ రేంజ్ కి అమ్ముకోవడమా.. ఛీ ఛీ' అని కామెంట్ పోస్ట్ చేశాడు. బీజేపీ పార్టీకి పవన్ కళ్యాణ్ తొత్తుగా మారాడనే అర్థంలో ప్రకాష్ రాజ్ అసహనం వ్యక్తం చేశారు. ప్రకాష్ రాజ్ ట్వీట్ వైరల్ గా మారిందిగతంలో కూడా పలుమార్లు పవన్ కళ్యాణ్ రాజకీయ నిర్ణయాలను ప్రకాష్ రాజ్ వ్యతిరేకించారు. బీజేపీ విధానాలతో పూర్తిగా విభేదించే ప్రకాష్ రాజ్.. ఆ పార్టీతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తూ ఉంటారు. ఒక శాతం ఓటు బ్యాంకు లేని బీజేపీతో పవన్ కళ్యాణ్ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏముందని గతంలో ప్రకాష్ రాజ్ విమర్శలు గుప్పించారు. ఇక తిరుమల లడ్డు వివాదంలో సైతం పవన్ కళ్యాణ్-ప్రకాష్ రాజ్ మధ్య మాటల యుద్ధం నడిచింది.

## రాయచోటి రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్రగ్భ్రాంతి

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం**

**అమరావతి :** అన్నమయ్య జిల్లాలో రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుల్లంపేట మండలం రెడ్డిచెరువు కట్టపై మామిడి లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడి 9 మంది మృత్యువాత పడటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో 9 మంది చనిపోయారని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరుకు వీరు ప్రయాణిస్తున్న సమయంలో రాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. మృతులంతా రైల్వేకోడూరు సెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన కూలీలని తెలియడంతో సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.